## కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18 : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ కంట్రోల్‌రూంను ఏర్పాటు చేశారు. జిల్లాలో జరుగనున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదుల కోసం ఈ కంట్రో ల్‌రూంను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. కంట్రోల్‌రూంకు రాలేనివారు 040 23238545 నెంబర్‌కు ఫోన్‌చేసి కూడా ఫిర్యాదులు చేయవచ్చునని ఆమె తెలిపారు. కంట్రోల్‌రూం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు.

## సమాజ సేవలో భాగస్వాములవ్వాలి

కడ్తాల్, అక్టోబర్ 18 : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కడ్తాల్ జడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన నల్లవెల్లి నర్సమ్మ వారం రోజుల క్రితం మృతి చెందింది. జడ్పీటీసీ బుధవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీడీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపీటీసీ లచ్చీరాంనాయక్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వీరయ్య, ఉప సర్పంచ్ నర్సింహ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి దుస్తుల పంపిణీ



యాచారం : దుస్తులు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్ శశికళ

తుర్కయాంజాల్, అక్టోబర్ 18 : మున్సిపాలిటీ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని మున్సిపల్ కౌన్సిలర్ కరాడి శ్రీలత అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధి ఉమర్ ఖాన్‌గూడలో పారిశుధ్య విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి కౌన్సిలర్ దుస్తులను అందజేశారు.

**యాచారం** : మండలంలోని తాటిపర్తి గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా పీఏసీఎస్ డైరెక్టర్ మద్దెల శశికళ బుధవారం ఉచితంగా దుస్తులను అందజేశారు. పారిశుధ్యం, చెత్త సేకరణలో వారి పాత్ర అభినందనీయమన్నారు. పంచాయతీ కార్మికులకు అన్ని వేళలా అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు ఉన్నారు.

## నేడు కార్యకర్తల సమావేశం

మాడ్గుల, అక్టోబర్ 18 : మండల కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి బుధవారం తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ హాజరవుతారని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

# అవకాశవాద రాజకీయాలకు గుణపాఠం తప్పదు

- అభివృద్ధిని కాంక్షించే వారు బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా



ఇబ్రహీంపట్నం :బీఆర్ఎస్ బూత్‌స్థాయి నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18 : ఎన్నికలప్పుడే ప్రజల ముందుకు వచ్చి అమలుకాని హామీలనిచ్చే రాజకీయ పార్టీలు, నాయకులకు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ ఇన్‌చార్జి తీగల కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు క్యామ మల్లేశ్‌తో కలిసి ఇబ్రహీంపట్నంలో ఏర్పాటుచేసిన మున్సిపాలిటీ బీఆర్ఎస్ బూత్ కమిటీల నాయకుల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు.



యాచారం :మేడిపల్లిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రమేశ్‌గౌడ్

ఇబ్రహీంపట్నంలో వంద పడకల ఆస్పత్రి త్వరలోనే ఏర్పాటు కానుందని, ఇబ్రహీంపట్నంలో ఆర్డీవో కార్యాలయం, పంచాయతీరాజ్ డీఈ కార్యాలయాలను కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ పూర్తిస్థాయిలో సరిపడా తాగునీరు అందిస్తున్నామన్నారు. త్వరలోనే ఇబ్రహీంపట్నానికి మినీ స్టేడియం కూడా రానున్నదని తెలిపారు. ఇబ్రహీంపట్నం చెరువు సుందరీకరణ పనులు కూడా ప్రారంభమయ్యాయని, చెరువుకట్టపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున బైపాస్ రోడ్డును కూడా ఏర్పాటు చేసుకున్నామన్నారు. మత్స్యకారుల కోసం రూ.2 కోట్లతో శేరిగూడ సమీపంలో చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు. పాత ఇబ్రహీంపట్నం కూడా అభివృద్ధి చేయాలనే పాతబస్టాండులో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేసుకుంటున్నామని, పాత ఇబ్రహీంపట్నం రాయపోల్, నాగన్‌పల్లి రూట్‌లో కూడా రోడ్డు విస్తరణ చేసుకుంటున్నామన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో పోటీచేసే కాంగ్రెస్ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతున్నారన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డిలాంటి ఊసరవెల్లి రాజకీయాలు నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కష్టపడి పని చేయాలి

ఇబ్రహీంపట్నంరూరల్ : 40 రోజుల్లో జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు కష్టపడి పనిచేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు అన్నారు. మండల పరిధిలోని చర్లపటేల్‌గూడ గ్రామంలో బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తలు, నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ గీతా రాంరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తాళ్ల హరిప్రసాద్‌గౌడ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, నాయకులు మైసయ్య, గణేశ్, లింగం, శివప్రసాద్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

యాచారం : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని నాలుగోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్ అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బూత్ స్థాయి కన్వీనర్లు, కో కన్వీనర్లు, సభ్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కాంగ్రెస్‌లో నేటికీ టికెట్ల లొల్లి నడుస్తున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బాషా, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ శివలీల, ఉపసర్పంచ్ సత్తమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆడాల గణేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, వార్డు సభ్యులు సురేందర్‌రెడ్డి, సుజాత, బీఆర్ఎస్ నాయకులు కిషన్, రమేశ్, కృష్ణ, అమీర్, ప్రవీణ్‌గౌడ్, మహేశ్, అంజయ్య, అనిల్, సాయిరెడ్డి, సుధాకర్, శివ పాల్గొన్నారు.

### కల్వకుర్తిలో బీఆర్ఎస్‌దే విజయం

తలకొండపల్లి : అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ గుప్తా కోరారు. మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం గడపగడపకు బీఆర్ఎస్ పథకాలను వివరిస్తూ ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, మాజీ జడ్పీటీసీ పద్మ, సర్పంచ్‌లు గోపాల్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.



తలకొండపల్లి : ప్రజలతో మాట్లాడుతున్న ఉప్పల వెంకటేశ్‌గుప్తా

## బీఆర్ఎస్ గెలిస్తేనే మరింత అభివృద్ధి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18 : గత పదేండ్లలో అభివృద్ధిలో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని, ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందని, మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే తెలంగాణలో మిగిలిపోయిన అభివృద్ధి పనులు పూర్తవుతాయని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి తీగల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో పేదలంతా సుభిక్షంగా ఉండాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణగా మార్చటానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని గుర్తు చేశారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేయటంతో పాటు ఎన్నో ఐటీ కంపెనీలను ఏర్పాటు చేశారని, కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ఇబ్రహీంపట్నంలోనే ఏర్పాటు చేయటం వల్ల ఈ ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ కష్టాలు తప్పవని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..కార్యకర్తలు పార్టీకి పునాదిలాంటివారని, పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకురావడానికి కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కష్టపడాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మున్సిపల్ మాజీ చైర్మన్ భరత్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల మహేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాల్, కౌన్సిలర్లు యాచారం సుజాత, నీలం శ్వేత, కసరమోని పద్మ, అల్వాల జ్యోతి, నల్లబోలు మమత, మంద సుధాకర్, శంకరయ్య, నరాల విశాల, కొండ్రు శ్రీలత, నీళ్ల బానుబాబు, బర్తాకి జగన్, ముత్యాల ప్రసన్నలక్ష్మి, జెర్కోని బాలరాజు, పార్టీ నాయకులు యాచారం రవీందర్, జెర్కోని రాజు, ఆబేద్, కొండ్రు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం : ఎమ్మెల్యే కిషన్‌రెడ్డితో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తీగల కృష్ణారెడ్డి

### ఇబ్రహీంపట్నంలో బైకు ర్యాలీ

ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కౌన్సిలర్లు మంద సుధాకర్, బర్తాకి జగన్ పార్టీ నాయకులు యాచారం రవీందర్, కొండ్రు ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో వెంకటరమణనగర్ కాలనీ నుంచి పాతబస్టాండ్ మీదుగా పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.